[illegible]

వెంకటేశ్వర శతకము

~~11497~~

S.NO: ~~10140~~

A ~~C.NO.~~ 20793

శ్రీరస్తు.

శ్రీవేంకటేశ్వరస్వామినేనమః.

తాళ్లపాక. చిన్నన్నగారిచేత

లోకనీతిప్రతిపాదితముగా రచియింపబడిన

వెంకటేశ్వరశతకము.

ఇది,

పండితులచేపరిష్కరింపబడి.

శ్రీమాన్. భద్రాచలం- తిరుమల

పం. శ్రీ, కాకుళాచార్యులు అండు బ్రదర్సువారి

శ్రీవాణీనికేతనమందిరముద్రాక్షరశాలయందు

సలకా. శ్రీనివాసులుసెట్టిగారిచే

ముద్రింపించి ప్రచురింపబడియె.

Register Copy Right.

MADRAS.

1889.

శ్రీరస్తు.

శ్రీవేంకటేశ్వరస్వామినేనమః.

తాళ్లపాక. చిన్నన్నగారిచేత

లోకనీతిప్రతిపాదితముగా రచియింపబడిన

వెంకటేశ్వరశతకము.

ఇది,

పండితులచేపరిష్కరింపబడి.

శ్రీమాన్, భద్రాచలం- తిరుమల

పం. శ్రీ, కాకుళాచార్యులు అక్కడు బ్రహ్మచర్యువారి

శ్రీవాణీవినోదమందిరముద్రాక్షరశాలయందు

సలకా. శ్రీనివాసులుసెట్టిగారిచే

ముద్రింపించి ప్రచురింపబడియె.

Register Copy Right.

MADRAS.

1889

S.NO. 1042
Acc.No. 20793

శ్రీ

శుభమస్తు,

వేంకటేశ్వరశతకము.

(౧.) సీ॥ శ్రీదేవియురమున శిరసునతులసిభూ కాంతవీపునపదాగ్రమున
గంగ । కమలాసనుఁడునాభి కాముఁడుమదినప సవ్యావామాక్షులు
శశియురవియు । ధ్వజమునగరుడుండు తపనులుకాంతులు సకలవా
యువులు నాసాపుటములు । జగములుకుక్షిని జలధులు వళులందు
ఘనరోమములుదేవ గణములెల్ల । కలిగిశోభిల్లునీ మూర్తిదలచినీకు।
సీసశతకంబు జెప్పెద చిత్తగింపు । కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ।
విమలరవికోటి సంకాశ వేంకటేశ॥

లోకనీతివిషయము.

(౨.) సీ॥ ధర్మంబుగలచోట దలకొనుజయమెల్ల దయగలచోసుకృతంబు
నిల్చు । సత్యంబుగలచోట సమకూరు శుభములు నేమంబుగలచో
టనిల్చుసిరులు । పాడిగల్గినచోట పంతంబులీడేరు దాక్షిణ్యమున్న
చోతగులుమైత్రి । భక్తిగల్గినచోట ఫలమిచ్చుదైవంబు మనసుగల్గి
నచోట మలయుసుఖము । యితరమగుచోట వెదకిననేలకల్గు । సా
రదినీదైనకృపగలచోటగాక॥ కలిత॥ *

(3.) సీ॥ తపసికినేటికి దలపోయరోషంబు బ్రాహ్మణునకునేల పాపచిం
త । బుద్ధిమంతునకేల పొసగనిసౌఖ్యంబు పరమయోగికినేల ప్రజల
రచ్చ । మహిరాజునకునేల బహుజనద్వేషంబు కార్యవంతునకేల
కడుచలంబు । కీర్తికామునకేల కెరలినలోభంబు మంచివానికినేల
మంకుగుణము । కీడుమేలునుమదివి తర్కించిచూచి । భవ్యగుణముల
మిముగొల్చి బ్రతుకవలయు॥ కలిత॥

(౪.) సీ॥ పరమనాస్తికునకు భక్తివాదములేల షండునకేటికి సతులపొం
దు । పాపకర్మునకేల పరపురుషార్థంబు ధనలోభికేల బాంధవము
చింత । మూర్ఖజనకేటికి మొదలనె మెఱగమాట మన్నృతవాదికిని
మర్యాదలేల । వెఱ్ఱివానికినేల విమలవిచారంబు పరమూషకునకేల
పరమచింత । సంసునకుగాక వివరింప సద్గుణంబు । లెంచుజూచిన
మూర్ఖులకేలగల్గు ॥ కలిత॥ ❋

(౫.) సీ॥ మరణంబు లేకుండ మందుచేఁగల్గిన కాలునకేటికి కలఁగిపార ।
ప్రాయంబుచెడని యుపాయంబుగల్గిన నెయ్యెడముదిమికి నేలతల
క । కామితార్థములిచ్చు కామధేనువుగల్గ కరువునకేటికి వెరచియొ
దుగ । వజ్రదేహంబుగా వరముసిద్ధించిన శస్త్రాస్త్రములకేల జల
ధరింప । శరణుజొచ్చినయటువంటిజనులకెల్ల । కావఁబోవంగ దా
తవుకలవునీవు॥ కలిత॥ ❋

(౬.) సీ॥ గడుసరితాటోటు కష్టవేడుకగాని కలహప్రియునిధూర్తు కప
టచిత్తు । సుంకరిజూదరి జాటు ననాచారు మఱిమఱచ్చు చలపాది
మొండియవిడుపు । కుత్సితునపకారి కుటిలాత్మునవివేకి కయిలాటకా
ని టక్కరితుటారి । వేటకానిబిసాళి వెఱ్ఱినవ్వులపోతు మాయధా
రుని చోరు మద్యపాని । కరవలవదు మఱిపొందు సేయఁతగదు। మా
నవులకర్థితో కలలోన నైన॥ కలిత॥ ❋

(౭.) సీ॥ ధరదేవతాలయ ద్రవ్యసక్తుడుగాక తొడెబడ బ్రాహ్మణ ద్రోహి
గాక । చెలగిపతివ్రతా జనకాముకుఁడుగాక వ్యాడిమినగరకొం డీఁ
డుగాక । గర్వంబుతోడనొక్కట మదాంధుడుగాక పరగనవిశ్వా
స పరుఁడుగాక । కుటిలవర్తనమున క్రూరచిత్తుడుగాక సకలశా
స్త్రములందు జడుడుగాక । మెలఁగనేర్చినయట్టి ధార్మికుల కెందు।
కల్గుసుఖములు నీకటాక్షంబు వలన॥ కలిత॥ ❋

(౮.) సీ॥ జలకంబుతగఁ బాటి జపము దేవార్చన బ్రాహ్మణసేవ పురాణగోష్ఠి।
దానంబు చోరశాత్రవ ప్రగ్రహము చింత స్వజనగ్రాసార్థ ఋణముగ
ణన । యాప్తమంత్రిపురోహితాలోచనంబును రాజ్యాదిధనవిచా
రంబు భక్తి । సంగీతసాహిత్య సౌఖ్యానుభవములు గూఢచారులకో
ల్వగు స్తనిద్ర । సలుపవలయును ప్రతిదివసంబునందు । నయము మీఱిం
గనయట్టి భూనాయకునకు॥ కలితలక్ష్మీశ సర్వ॥ *

(౯.) సీ॥ కులమువారలకిత్యకోత్తైవదిల్లాలు వరుసతో రక్షించు వాఁడు
తండ్రి । ప్రియముతో చన్నిచ్చి పెంచిన యది తల్లి తనకు తోడగు వా
డు తమ్ముఁడరయ । ఆపదలెడబాపు నాతఁడె బంధుఁడు వంచనసేయని
వాఁడె భటుడు । మోక్షమార్గము జూపు ముఖ్యుడె యాచార్యుఁ డా
త్మకు నిష్టమౌ నతడె సఖుఁడు । యెఱిగి వీరలతో పొందు సలుపవలయు,
గురు తెఱింగిన సద్వివేకులకు నెల్ల॥ కలిత॥ *

(౧౦.) సీ॥ ఆసలు విడిచిన యాలమటలే లేవు నిర్ధనికుం డైనఁ నిర్భయంబు । పర
హింసమానిన పాపమించుక లేదు భోగ మొల్లకయున్న బుద్ధి చెడదు ।
వెసపరాధీనత విడిచిన ముడి రాదు ధరఁ గోరకున్న బంధంబు లేదు ।
మగువలఁ రోసిన మరుబాధలడరదు మమత మానిన విచారములు లేవు
గాన సకలంబు దలఁపోసి ఘనత మీఱసి । చెలగ పురుషుడు మిగుల నిశ్చి
త్తుఁడయ్య॥ కలిత॥ *

(౧౧.) సీ॥ వలవనివైర మెవ్వరితోడఁ గోరగాదు మెలఁగి ధూర్తులయిండ్ల మె
ట్టఁజనదు । బుధులను డాశిన బుద్ధిచూడగ రాదు పాపంబు సొమ్మని ప
ట్టితగదు । బంధువిరోధంబు పాటింపజెల్లదు నేలిక కెదురాడ నెపు
డువలదు । ఆత్మ నమ్మినవారి నపహరించుటకీడు యని మొనవోడిన
నదియెగ్గౌతో । పదరపనిలేమ నీతి సంపన్నులకును । బలిమినోయ్యా
ననానాట ప్రబలవలయు॥ కలిత॥ *

(౧౨.) సీ॥ ఆచారవంతుఁడౌ నతఁడె విప్రోత్తముం డఖిలంబు రక్షించు నతఁడె
రాజు। నరుసతోఁ గార్య నిర్వాహకుఁడే మంత్రి యుచితవర్తనుఁడె పు
రోహితుండు। కడుశిష్టదీవించ గలవాఁడె సత్కవి యమృతహస్తుఁడె
వైద్యుఁ డఖిలదిశల। పోటుజ్ఞమెరిగిన పురుషుఁడె దళవాయి గణితజ్ఞుఁ
డగువాఁడు కరణ మరయ। పురుషరత్నము లనియంద్రు బుధులు వీరి।
యితరులెల్లను సామాన్యు లెంచిచూడ॥ కలిత॥ ❋

(౧౩.) సీ॥ పలుమాఱు శపథముల్ పలికెడువాఁతడు పూఁటలు బడునట్టి పోటు
కాఁడు। కూటసాక్షులకును గుఱియైనయాతఁడు నటువంటి వారితో
నలుగునతఁడు। విభునిరహస్యముల్ వెలిబుచ్చునాతఁడు పరులచే లం
చముల్ బట్టువాఁడు। కుడిచినింటికిచేటు గోరెడునాతఁడు మహోప
కారంబు మరచువాఁడు। పమునఘోగతి నిహమును పరములేక। కొ
అకునకుబోయి వడగండ్లు గూలుకరణి॥ కలిత॥ ❋

(౧౪.) సీ॥ ఇలయేటిదరిమాని కెప్పుడుచలనంబు నరనాథుపొరిగిల్లు నమ్మ
రాదు। పాముతోఁడుతపొందు పాటింపఁజెల్లదు దుర్జనసంగతి దూ
రుమట్టు। కడగిదయ్యముతోడి కాపురంబు కీడు మతిహీనుంగతో పొం
దు మరణమోదవు। పరికింపనోడపై బ్రతుకుసందేహంబు ఘనుని
తోసరసంబు గాదుజరప। అరసి కానివివర్జించి యయినపనుల। నరు
డువర్తిల్ల వలయును నయమెలర్ప॥ కలిత॥ ❋

(౧౫.) సీ॥ ఏలికతోఁపాటు యేమియైనను మేలు తనయంతనున్న వచ్చినది మే
లు। సజ్జనగోష్ఠి యెచ్చటనుండినను మేలు చిరపుణ్యమెంత చేసినను
మేలు। నిజమాడ యెవ్వరు నిందించినను మేలు పరగ నంతటితోడి బ్ర
తుకు మేలు। ధరణిపదార్థమై చరియించినను మేలు వినయంబు గల్గు
జీవనము మేలు। దుష్టబుద్ధులు మెలగెడు త్రోవ వలదు। నయమెఱిం
గినయట్టి సన్మానికులకు॥ కలిత॥ ❋

(౧౬.) సీ॥ మాపటిదినకున్మై మరువరాదెప్పుడు యలయికకూడదు యాచకు
నకు। వేగులవారికి వేసటజెల్లదు జోగికికాణాచి చోటులేదు। వె
సహీనజాతికి వీరువారనిలేదు వెట్టివానికికూలి వేడతగదు। జాజర
గానికి సంకోచపడరాదు మొగమాటదూతకు తగవుకాదు। తగిలి
తమ తమవర్తన తగిన పాటి। నేర్చినటువలె బ్రతుకుట నీతి యం
డ్రు॥ కలిత॥ *

(౧౭.) సీ॥ తనభక్తినిజమైన దైవంబుమెచ్చును మనసొక్కటైనను మలయు
సుఖము। మంచిదియైనను మహియెల్లవశమౌను సాహసియైనను
త్సాహమొదవు। బుద్ధిపూర్వకమైన భువియెల్ల నేలును బ్రతుకనేర్చి
నను శుభంబులొదవు। సరసతగల్గిన జగమెల్లవశమౌను యుద్యోగ
పరుడైన నొదవుధనము। చతురుడగువాడు యెప్పుడు జగములో
న। చంచలించకమెలగిన సకలసిద్ధి॥ కలిత॥ *

(౧౮.) సీ॥ నదుమంత్రతంత్రాల నరులసుకర్మముల్ నేటిదాజగము వర్ణించి
చూడ। యెన్నగవశములా యేండ్లెవ్వరికైన నయుడుగునాజన్మంబు
లెల్ల మనిన। సొలిడిపోగులా సంసార పాశముల్ యల్పమా బ్ర
హ్మాండమరసిచూడ। నీటిపైవ్రాతలా నీరజాసనువ్రాత యెతిగిరా
తత్వజ్ఞులింతలోన। యెంతవారికి తెలియంగ నెట్లువచ్చు। నీప్రభా
వంబులన్నియు నీకుగాక॥ కలిత॥ *

(౧౯.) సీ॥ మాంధాతకొనిపోడు మహిచేరెడైనను కొనిపోడురారాజు కొ
లువుకొంత। నలుడుదాగొనిపోడు నవరత్నమొకటైన శిబికొనిపో
డొకటిచిన్నమైన। కొనిపోడు ఖచరుండు గోవునొక్కటి నైన వ
స్త్రంబుగొనిపోడ డాయయాతి। గుఱ్ఱమొక్కటినైన గొనిపోడు న
హుషుండు గజముగొంపోడు నొక్కటినిసగరు। డింకనెవరికి సత
ముబుయొల్ల సిరులు। దానొనర్చినధర్మంబె దగిలివచ్చు॥ కలిత॥ *

(౨౦) సీ॥ సుఖదుఃఖములు సుబ్బు క్రుక్కులబెరయక వసధికైపడిసుండు వా
డెయోగి.। పంచేంద్రియముల పాల్పడి చరియించక గగనంబువలె
నుండు ఘనుఁడెయోగి । యజ్ఞానరహితుఁడైయంధకారముబాసి యా
దిత్యువలెనుండు నతఁడెయోగి । పరిపూర్ణుఁడైయుండి భావింప చో
ద్యమై పవనునివలెనుండు బలుఁడెయోగి । బహువిధంబులమీ పాద
భక్తిగలిగి । చదువుకుండిన యతఁడెపో సిద్ధయోగి॥ కలిత॥ ❋

(౨౧.) సీ॥ అత్యాశకలవాని కబ్బనీయదుసిరి గుణములన్నియుబాపు కోప
బుద్ధి । పిసినగుణంబది పిమ్మటతిట్టించు కడునహంకారంబు కష్టపర
చు । ముదిమియెవ్వరికిని ముందుతోచగనీదు బాల్యంబుమందత ప్ర
బలజేయు । ధనకాంక్షమిక్కిలి దయధర్మ మెడలించు చలముకార్య
విహీనకరవిచెరుచు । ఘనులుతలపోసి యీవట్టి గతులుమాని । ప్ర
బలుదురువారు సన్మార్గపదవిదెలిసి॥ కలిత॥ ❋

(౨౨.) సీ॥ తగిలితాజేసిన ధర్మంబుతనుగాచు దైవంబుగొల్చిన తన్నుబ్రో
చు । జితకాముసితపంబు శీఘ్రమెఫలియించు సత్యమెక్కుడనైన జ
యముబూపు । ప్రియవాక్యమందరి బెనచిచుట్టముజేయు మంచితన్ము
పొగడించు మంచితనము । కడిగండమడగించు కలితాన్న దానంబు
జపముపాతకముల జక్కియజేయు । యెరిగి నడిచిన సిద్ధించు నిహప
రంబు । సులభమన్నిట నినుగొల్చు సుజనులకును॥ కలిత॥ ❋

(౨౩.) సీ॥ బహుపుణ్యుడగువాని బతుకదియంచివి మనసునిల్పినవాని మ
హిమమేలు । జ్ఞానంబుగలవాని జన్మంబుసఫలంబు తప్పుజెప్పినవా
నితగవులెస్స। సమబుద్ధిగలవాని చరితంబుసమ్మతియుపమరియగువా
నియునికిబాగు । వావిగల్గినవాని వర్తనసుఖమిచ్చు మేలెరింగినవాని
మెచ్చుమెచ్చు । భువిని యిటువంటి మనుజుండె భూషణంబు । కలు
గునీకృపనీరీతి ఘనులకెవుడు॥ కలిత॥

(౨౪.) సీ॥ చాకిగాడగువాడు సటలెల్లఁ బోధించు నందులకొకరిపై నలుగ
వలదు। పాతకియగువాడు పరులదూషించును వెఱ్ఱియై తానది విన
గవలదు। వెడపొంగయగువాడు విత్తంబులీవచ్చు భ్రమసియాసల
నది బట్టవలదు। మాయావియగువాడు మందుమంత్రము నేర్పు మ
రచితప్పియునది మరగవలదు। కర్తయగువాడు కపటుల గతులు
దెలిసి। యేమరక రాజ్య మెప్పుడు నేలవలయు॥ కలిత॥ *

(౨౫.) సీ॥ హెూపరి యెంతైన హెూవవేసారదు సొరదియాదాయము చూ
చుగాక। మహాగ్రహస్తుండ లమటలకు వోడదు సాలయకే పనికై
న చొద్దుగాని। కాఁబ్రాడినవాఁడు సుఖంబులు కోరడు పరుల కేనిందను
పడునుగాని। యలమటదెప్పుడు యప్పులకోడదు సుసరాన దిద్దక
జూఁగుగాని। కంగిపీరలకీవోజ కర్మవశము। కర్మఘ్నులు ఘిమ్మ
ల్చినగాని తెగవు॥ కలిత॥

(౨౬.) సీ॥ ఒకడు దాచినయర్థ మొక్కఁడు భుజియించు నొకసతి మగడువే
రొకతెకగును। కాయంబు నిలువదు కడుబ్రహ్మకైనను చాయకొన్నా
ళ్ల దిజవ్వనంబు। చదివినచదువులు సరిశరీరముతోనె తలఁపులు మరచి
నందాకయుండు। కులము దారిద్రంబు కొంచంబుగాఁజేయు। వలపు
వేసటమైన వదలివిడదు। యేల భ్రమయంగ నెవ్వరి కేదినిజము।
చెలగిమిము గొల్చు వారికి చెడనిపదవి॥ కలిత॥ *

(౨౭.) సీ॥ శత్రుల మాటలు సతమని నమ్మక కాంతలకును గుట్టు గానసీక।
సమయగాండ్లకు మతిదనువు చెల్లించక తోడుబోతులనిండ్లు దొక్క
నీక। ఘనతరద్రోహిని కడగిచారకనీక మొదటవంచకునకు మోస
బోక। పిరికిపోట్లాటకు పెనపెట్టుకొనిపోక దొరయానిహీనుని తోడు
గనక। బెదరకెచ్చరికై యుండు వాడె రాజు। జగతివర్ధిల్లునట్టి వి
చారపరుడు॥ కలిత॥

(౨౮.) సీ॥ దానంబుహెచ్చుడు పరిప్రాణములకంటె తనకీర్తిహెచ్చుడు
ధనముకంటె । సాహసంబెక్కుడు సామువేయుటకంటె పంతమె
క్కుడు ప్రతాపంబుకంటె । యిలలోన దారిద్ర మెక్కుడుశిరికంటె
జీవమెక్కుడు తనబిరుదుకంటె । సమరమెక్కుడుమరి సంధి చేయు
టకంటె ధైర్యమెక్కుడుదార తనముకంటె । వెలయు నిటువంటి
గుణముల వీరవరుడు।కలడువెయ్యింటనొక్కడుకలడొలేడొ॥కలిత॥

(౨౯.) సీ॥ నయకోవిదులుతప్ప నడచిరేనియువారి వరుసగాదదికర్మ వశ
ముగాని । ధనికులుభోగించ దనియజాలమివారి జడతగా దదిజన్మ
సరణిగాని । పుణ్యంబుపాపంబు పొంతబోయినవారి గతులు గాదది
దైవ గతులుగాని । సుగుణులులోక నిష్ఠురులైన నవివారిజాడగా
దుత్పాతసరణిగాని । యెరిగినడవంగ వారలయిచ్చగాదు । ధర్మ
దేవతమెలగు చందంబుగాని॥ కలిత॥ *

(౩౦,) సీ॥ చెలుల సందడినున్న చిత్తంబు చెలిమించు కనకంబు పొడగన్న
గలుగునాస । మరియచేబట్టిన శూరత్వములురేగు నీచవర్తనుపొం
దు నిందగొల్పు । యేలికతోమేల మెప్పుడు విషమించు పదుచుతోన
వ్విన భంగపరుచు । సభలోననవ్వన సడియెల్లపైకొను విటులగూ
డిన వివేకమ్ములెడలు । యెరిగియన్నియువజించి యేకతమున । ని
న్నుగొల్చిన వాడెపో నిపుణుడరయ॥ కలిత॥ *

(౩౧.) సీ॥ కొన్నిభూములయండ కొన్నిభూములవాన యొక్కని మేలువే
రొకనికీడు । వెలయుచుక్కలంరేయు వేగుపొద్దునమాయు కొంత
కాలముకల్మి కొంతలేమి । కప్పుమేఘముమింట కడపట బయలౌను
జవ్వనంబదిమీను జడిశిముదియు । కాయలైయున్నవి కడపట పం
డ్లౌను కడుహీను లధికులై కానబడును । యెంచి జూచిన వెనక
ముందెవరికయిన । కలగవలశదు సహజంబు గ్రాణగతులు॥కలిత॥ *

(౩౨.) సీ॥ భుజియించినప్పుడె పోవునాహారంబు పూసినగంధంబు పోట్లు
రాలు। కట్టినప్పుడెమాయు ఘనవస్త్రచయములు ముడిచినప్పుడె
వాడి మునుగువిరులు। కలసినప్పుడెపీడు కాంతలతోతమి తొడిగిన
వేగుత్తై తోచుసొమ్ము। యెక్కినప్పుడెవాహనములలయించును
వశముగానిక్షనంబు వట్టితోడుసు। కలుగనేర్చునెనిత్య సౌఖ్యంబు
లెందు। నిన్నుగొలిచినసుఖములు నెగడుగాః॥ కలిత॥ *

(౩౩) సీ॥ తనశాస్త్రులగువారి దండనుండగతగు అధిశూరులనుదండ ను
పతగును। మహిధనాఢ్యులకును మణియమియ్యగదగు హితులవా
కిలికావ లిడగతగును। సముచితజ్ఞులరాయ సమురాయ నిడదగు
మాయావులతలార్లజేయదగును।ఘనకార్యపరుల దుర్గాముల బెట్టగ
దగునిర్గుణుల దిశలను నిలుపదగును। మరచియల్పుల తానమ్మి మ
నుపదగదు। గరిమెధరయెల్ల నేలెడు ఘనులశౌర్యుడు॥కలిత॥ *

(౩౪.) సీ॥ సరసులు పంతముల్ సభలోననాడరు వీడరురణములో వీరవరు
లు। కలగరేపట్టిన ఘనతవివేకులు మరచితప్పరునీతి యుతులుపను
లు। తలచరుపాపముల్ ధన్యులుకలనైన నలయరాచారంబు నందు
బుధులు। నిందించరెవ్వరు నిపుణులుబ్రాహ్మచ్చి తలచరుపరుల కాం
తలను ధన్యు। వదలరెప్పుడు తమయింట వరుస గుణము। వసుధవీ
రలు మీప్రతాపంబువలన॥ కలిత॥ *

(౩౫.) సీ॥ పేలెన్నిబుట్టిన పెద్దగా బెరుగవు చీమలతోడ నశించిపోవు।
చదలుపుట్టలుబెట్టి శీఘ్రమెయణగును మిడుతలువే పెమించిమడి
యు। యీగలువడిమూగి యీడేర రెంతయు నల్లులు జనియించి
నవిశిపోవు। దోమ లుద్భవమైన తోడనె బొలియును కణుదురుల్
తుట్టలు గట్టినమయు। పరగనీగతి దుర్జనుల్ ప్రబలమైన। పరులపీ
డించిచెడుదురు పాపమతులు॥ కలిత॥ *

(౩౬.) సీ॥ మలశిశుసేయుట కూనలుబెట్టు పిల్లులుకంటిమా మరిపిల్లి కడుపు
నొకటి। పాముగ్రుడ్లులుబెట్టు పదినిరువదియును బ్రతికెనా భూమి
పై పాఁజులగును। పులులుపిల్లలనీను పొందుగానాల్గైదు యున్నదా
మందలై యుర్విలోన। కమఠంబులెన్నైన మనువులలోబుట్టు నెగ
డెనాగుంపులై నేలమీద। క్రూరసంతతి వెలయునె కొంచపడక।
విరివిగాధర్మసంతతి వెలయుగాక॥ కలిత॥ ※

(౩౭.) సీ॥ అధముని కూరమైన యాలకింపుటయొప్పు వినకున్నరాజాజ్ఞ వి
పులమౌను। పెట్టిచూచినయొప్పు మితిలేనిరాజ్యంబు పోకున్ననలజ
డిపొందుచుండు। తనసొమ్ము పర్మరు తలచిగనగొనుటొప్పు కా
కున్నతెలియదు కరిమిబల్మి। కలయుటొప్పునుకుల కాంతలతోతమి
మూగినపాపంబు మహినిగల్గు। మత్తుడైయున్న కార్యంబు మట్టుప
డును। వలశివల్లమిశాయంగ వలదుపతికి॥ కలిత॥ ※

(౩౮.) సీ॥ పతిచేయుకార్యంబు భటులచేకూడదు భటులకృత్యంబుభూ
పతికితగదు। మగనిస్వతంత్రంబు మగువకుచెల్లదు మెలత విధంబు
పెన్మిటికితగదు। మంత్రియున్నెడను సామాన్యుడుండగరాదు సా
మాన్యగతినుండ తగదుమంత్రి। కరణంబుతోపగ కాపువానికిగాదు
కాపుతోపగగాదు కరణమునకు। యధికకృత్యంబు లల్పులకరయవ
లదు। యల్పకృత్యంబు లధికులకెపుడు వలదు॥ కలిత॥ ※

(౩౯.) సీ॥ పదుగురాడినమాట పాటియైధరజెల్లు యొక్కఁడాడిన మాట
యొక్కదెందు। యూరకండినవారి కూరెల్లనోపరు నిజముముం
దరికల్ల నిలువదెపుడుఁ। చేసినదంతదా చంగపుట్టకపోదు దేవతల
కునైన దీరదాన। రాజుచేసినకీర్తి రంజిల్లుధరలోన కపటాత్ము
తోపొందు కడగరెందు। పుడమిలోకులుమెచ్చంగ నడువవలయు।
చలముసాధింపజెల్లదు సభలలోన॥ కలిత॥ ※

(౪౦.) సీ॥ నిర్మలునొకధూర్తు నిందించిననునేమి త్రోవలకున్యోడె తొఱ్ఱ
పురుగు। అధముండుసత్కవి నందనుండిననేమి తొఱలదే విరుల
తో తుంగపాచ। కడగియుల్పుడు ఘనుగారించు గాకేమి కరువదె
యొకదోమ గంధగజము। దొరతోడనీచుండు తొడరజూచి ననే
మి ప్రాకదె బలుమేడ బల్లిపిల్ల। యీడుకాకున్నపనులవి యెంచ
నేల। అందులకునేమి తారతమ్యములుగలవె॥ కలిత॥ *

(౪౧.) సీ॥ పరువంబుమీరిన బహుపుష్పజాతులు పదనుతప్పినయట్టి పరిమ
ళములు। నలువది యేండ్లపై నరశినవనితలు పొంతచల్లారిన భోజ
నములు। మిగులవెక్కుడుగూలు మీదటివస్త్రంబు వెలయుతోంబది
యేండ్ల వృద్ధగజము। పాతపంజారమై పలిగెడుగుఱ్ఱంబు సంగా
తమెడలిన వీడెములును। ఘనులకివియెల్ల భోగయోగ్యములు గా
వు। వరుసనెంచిన పరిపాటివారికగును॥ కలిత॥ *

(౪౨.) సీ॥ చరయుక్తొల్లయులూటిశీమలో లేకుండ దండెత్తవలయు శాత్రవు
లమీద। గడ్డియుగవసంబు కడునీరుగలుగుచో యరసిపొందుగ విడి
యంగవలయు। గైకొన్నభూముల గాపుగా తాణంబు లొనరించి
యూవల నొత్తవలయు। గజముగుఱ్ఱములబటు గాశిబొందకయుండ
లలిబోరి పగరగెల్వంగవలయు। బుద్ధిచెదరక యెప్పుడు భూవి
భుండు। మెల్లనేబహుశౌర్యంబు మెరయవలయు॥ కలిత॥ *

(౪౩.) సీ॥ దుష్టుండు సూర్యునిపై దుమ్మెత్తిచల్లిన తనపైనబడుగాక దాని
కేమి। వలబడ్డమీనెంత వడిగాగబొరలిన తనుచుట్టుకొనుగాక దా
నికేమి। కొండతోతగరుఢీకొనితాకినానేమి తలవక్కలగు గాక
దానికేమి। మిడుతలుచిచ్చుపై వడినెంతగవశిన తానెపోక్కెడు
గాక దానికేమి। యెదురు సత్వముతన సత్వమెరుగలేక। పోరు
వాడెందు నవివేకబుద్ధియండ్రు॥ కలిత॥

(౪౪.) సీ॥ వెలగిపుణ్యులసిజేరి చిరకాలమునబ్రతుకు క్రూరుడైబల్మిచే కొన్నపెడ్లి । కల్లలుపచరించి గడించినధనంబు దూరులుబడునట్టి దొరతనంబు । కపట బుద్ధికిజొచ్చి గైకొన్న రాజ్యంబు దయలేకయుండినతపసితనము । యాసతోగైకొన్న యట్టిసన్యాసంబు కపటాత్మదౌయధి కారవృత్తి । మనుపడెంతైన దైవంబుమరలిమరలి । తొలగనియ్యడు దుర్గతిద్రోచుగాక॥ కలిత॥ ❋

(౪౫.) సీ॥ ఎంమిపతివ్రత యెవ్వడుగోరిన చదలంటునేనిప్పు శిఖలోన । ఘన జితేంద్రియునినే కాంతదగ్గినను కలగునెజలరాశి కప్పచేత । ధర్మవర్తనునిపాతకు లేచరించినచేరు నిద్రించునే మెండునైన । ధీరాత్మునితరులు తెమలించగానేమి గాలిచుప్వరిచాత గట్ట బడునె । మెండులను ధార్మికులకు కీడేలగల్గు । నిజగుణంబులు సహజమై నిలుచుగాక॥ కలిత॥ ❋

(౪౬.) సీ॥ పుచ్చకాయలుదిన్న బోమెడుమంత్రంబు యిచ్చునెఫలమెవ్వరికి నైన । కడపదాటగలేని బడుగైనగుఱ్ఱంబు మెకుగ్రానె పౌజాపై నెందునైన । యాకలియుడుపని యట్టియాహారంబు బలియించునే మేను బటువుగాను । తనవింజానది దాటనిదేవత యొసగునెమోక్షంబు లెవరికైన । ధరణిపన్నింటి సామర్థ్యమరశిచూచి । బలువుగ లదెల్లనేబట్టి తెలియ దెలియు॥ కలిత॥ ❋

(౪౭.) సీ॥ జిలుగురేగినమాను చావకంభముగాదు గొడ్డుపెంచినపాడిగోవుగాదు । ధరపంచిశంబెంత తరచిననెయిగాదు మెండమావులు నీళ్ళమెవ్వుడుగాదు । పరగనుల్కలు వెయిబడి మాకను గాదు కూరమెంతైనను కూడుగాదు । మెనుబోతుబలసిన యేనుగసరి రాదు కడునశుద్ధపువాగు గంగగాదు । తొండంబుగల్గిన దోమ యేనుగగాదు కోడికోకిలగాదు కూతలిడిన । ప్రబలిచూపట్టు నవి యెల్ల పనికిరావు । ధీరుడగువాడు యొక్కడెవీరవరుడు॥కలిత॥ ❋

(౪౮.) సీ॥ గోడపైసున్నంబు గోకినపనిగాదు వాళ్ళపైవాసన నూర్చరా
దు। చేతబట్టినయట్టి జిడ్డులెక్కడురాదు కోకపట్టినగంజి కూర్చ
రాదు। పిసినికర్రలవన్నె విడిపించనిల్వదు బచ్చనగచ్చు చూప్పడగ
రాదు। మగ్గుబెట్టినపిండి మొనశియట్లకురాదు మీసాలపై తేనెమిం
గరాదు। చూడచేబట్టి సుంతెల్లచూపులగును; నీవుచేశిన మహిమలుని
ఖిలమెల్ల॥ కలిత॥

(౪౯.) సీ॥ కనకంబు పెంచాక్క గతిగానెభావించు కామంబు క్రోధంబు
గట్టిపెట్టు। తిట్టినతిట్లెల్ల దీవెనగావిను యలశత్రుమిత్రుంగా నాత్మద
లచు। యటభూమికననక పర్యంకంబుగాబండు బిక్షాన్నతృప్తిపై
పెంపుగలిగి। కాషాయవస్త్రంబు కౌపీనమునుగట్టి నిరతబ్రహ్మధ్యా
నని యతుడగుచు। యేకతమ్మునమౌనియై యులచరించు। నతడు
సన్న్యాసి యనియెంచ నర్హుడగును॥ కలిత॥

(౫౦.) సీ॥ బలుదూలవాడలో బ్రాహ్మణిల్లుండునె నిర్దయునకునేల నిలుచుక
రుణ। కప్పకాలెంకైన కలదనివిందురా పిరికివానికినేలబిరుదుగల్గు।
బొగ్గులతైలంబు బుట్టంగనేర్చునే యిూ మీదమొండికెగ్గేలకల్గు। కెర
లింపరాతికి గిలిగింతగల్గునె కఠినచిత్తంబేల కరగనేర్చు। కలరుయి
టువంటిజగతినికృష్టజనులు। సరవిదప్పించవచ్చునె జన్మఫలము॥ కలి॥

(౫౧.) సీ॥ మచ్చరించినవాడు మంచిమాటాడిన వేగమెలోచును వెగటు
తనము। యపనమ్మికయినవాడటువిందులిచ్చిన మందులందురుగా
నిమనసుగొనవు। వెడబాటుగానివాడూరకెమొక్కిన సందేహప
డుగాని సహజమెంచ। డనుమానమైనవాడర్థంబులిచ్చిన నళుకు
గానెందువిశ్వాసపడడు। యేమిచేసినకపటికి హితవుగాను। దూ
రుమలశీనపనులెల్ల మట్టుపడును॥ కలిత॥

(౫౨.) సీ॥ కామినీరతులులోకమువారు నమ్మరుపతితుల విడుతురు బంధు
జనులు। గుణహీనులైన లోకమువారు మెచ్చరు వేడబో రర్థులువి
గతయశుల। హింసాపరులతోడ నెనయరు సాధులు పురుషార్థ
ములపొంత పోరుబుధులు। విద్యావిహీనుల విద్వాంసులాలయరు
నృపులుచేపట్టరు చపలమతుల। యుర్వీమీదటనుత్తము లొక్క-రా
శి। యధములొక రాశియునుగాదె యరసిచూడ॥ కలిత॥ *

(౫౩.) సీ॥ అపరాధియగువాని నటదంపవలవదు తానాడుకల్లలె తన్ను
జెరుచు। సర్వకంటకునెందు సాధింపవలవదు వసుధవారలగోడు
వానిజెరుచు। యతిమూర్ఖుడగువాని నదలింపవలవదు తనలోని
కోపమె తన్ను జెరుచు। కడునహంకారుని గాదనవలవదు మేనిగ
ర్వంబులెమింగుల జెరుచు। చెప్పవలవదుబుద్ధులు జెప్పవలదు। సత్య
విధులకు ధర్మమే జయముగాన॥ కలిత॥ *

(౫౪.) సీ॥ కోరిదవ్వులజూడ కొండలునున్ననచేరి దగ్గరినను చెట్లురాళ్ళు। బూ
రుగఫలములు బుట్టించునాసల నెక్కి-కోశినపండ్ల నెగయుదూది। ని
ఱుగురువ్వురుగులు మెఱుగులై యుండును కఱగితూచినను బంగారు
గాదు। కాకిచిప్పలు వెండి కరణిగాన్పించును పుటములువేసిన బూ
డిదగును। యెదటివారలసంపద యెంతలైన। యడుగబోయిన ఫలి
యింపదవనిలోన॥ కలిత॥ *

(౫౫.) సీ॥ అపవిత్రమగునట్టి యన్నంబు గొనుకంటె యడవిలో దినుబలు
సాకుమేలు। హితశత్రువై యలయించు శత్రువుకంటె కయి వశం
బగుశునకంబుమేలు। బహుదుర్గతులగూర్చు పరధనంబుల కంటె
న్యాయార్జితంబునే మాత్రజాలు। నపకీర్తిభోగ సుఖంబునకం
టెను చిత్తంబులోయాత్మ చింతలెస్స। సజ్జనులునేతుర రిటువంటి
జాడలెస్స। తక్కినవియెల్లరుచులౌను తామసులకు॥ కలిత॥ *

(౫౬.) సీ॥ ఇచ్చకంబాడిన హితవగుపతికిని మతిసందడించిన మనసు విఱు
గు । నాదిగివర్తించిన నోడబడిదయవచ్చు పంతంబుమెఱసిన పగ
లు తెచ్చు । నేర్పుతోగొల్చిన నెలమినర్థము తెచ్చు యదుగబోయిన
వేసటగునుపకికి । తలపులోమెలగిన వెలయుసంతోషంబు యెర
మరకైయున్న తరుగుభక్తి । మంత్రియైగువాడు కార్యకర్మంబు
లిట్లు । తెలిశినడచిన శుభములు తేటపడును॥ కలిత॥ ✱

(౫౭.) సీ॥ అడుసుచేతుల దియ్యవద్చు నాకొక్కవేళ బలశియుండిన గడ్డ
పారవలయు।యాకటివేళయే యన్నంబువవియగు తనిశితెనోకలింత
లుగడంగు। తరితోడవిత్తిన తరుదుగాబండునుయీపొద్దువిత్తిన యీ
చబోవు । బంటునాయావేళ బనిగొనగాదగు యలవాటుదప్పినయ
డచిపడును । వేళవేళలకార్యంబు వెలయజేయ । వలయునొకయిం
తదప్పినవలముకాదు ॥ కలిత॥ ✱

(౫౮.) సీ॥ యడవిలోపలరాజ్య మాదియొల్లమనరాదు బలియుడునైకొన్న
బాధజేయు । క్రూరవర్తనులను గూర్చిరేంటటగు పగరగూడిన
వాడు భయమొనర్చు । గడినున్నవారితో దొడరుట యొప్పను పూ
రకుండిన నతండొత్తజూచు । పలుమారుతనబంటు పౌజు జూచిన
యొప్ప గర్వితురటువలె గాకయున్న। నృపతికమరియుండుట నీతి
గాదు । బహువిధంబులనేర్పుమై ప్రబలవలయు॥ కలిత॥ ✱

(౫౯.) సీ॥ దానపాత్రులకిచ్చు ద్రవ్యంబుఫలియించు విటులకొసంగిన విఫల
మగును । మంత్రపుఅగ్నిహోత్రముతన్న రక్షించు బూడిదలో వే
ల్వబున్యనిందు । కాలోచితంబైన కర్మమీడేరించు వేళదప్పిన సంధ్య
విధికివెలితి । యొరులకునుపకార మొనరించశుభమిచ్చువడికీడుజేసిన
నరకమొదవు । యెపుడుజేసినధర్మంబు యెరుడుమనుచు । యెరుక
మాలినకృత్యంబు లేమిభ్రాంతి॥ కలిత॥ ✱

(౬౦.) సీ॥ హీతబుద్ధియడుగుమ హీతుండుగల్గిన మతితోడ బోధించు మం
త్రిగల్గు । వెంపేమియును లేని వీరుండుగల్గిన తగుపరివారంబు తా
నెగల్గు । పొంచుసేయగనేర్చు పురుషుండుగల్గిన ఘనుడైన చెలికా
డు గల్గియుండు । ఘనతరస్థితి నెరింగినవాడు గల్గినకడుమెచ్చ జె
ప్పెడుకవియుగలడు । వేసరకమంచివారల వెదుకవలయు । తలచి
జూచినయవియెల్ల దైవఘటన॥ కలిత॥ ❋

(౬౧.) సీ॥ తొల్లి జెట్టినిమేలు తొడరియిప్పుడు రాదు కావలశినపని కాకపో
దు । చేసినకర్మంబు జెందకమానదు రాగలయర్థంబు రాకపోదు।
దైవసంకల్పంబు తప్పదెందైనను తనువికారంబులు తగులునెపుడు।
లోకధర్మమునకు లొంగకమానదు తగినభోగంబులు తానెగల్గు।
వేగరించగవలవదు విమలమతికి । సకలమున కోర్చియుండిన సకల
మొదవు॥ కలిత॥ ❋

(౬౨.) సీ॥ నిక్కంబు వలెనుండు నెపుడు సంసారంబు మెరశిన యట్లుండు
మించిసిరులు । కాయంబుదక్కిన గతినుండు తలపోయ తనదియైన
ట్లుండుతనదు గృహము । సతముల్లైనట్లుండు సరసాన్న పానంబు
పాయనియట్లుండు బాంధవంబు । యమరినయట్లుండు నటపుత్రపౌ
త్రులు చేచిక్కినట్లుండు చిత్తమొదవు।యింద్రజాలంబుస్వప్నమో
యిదియునొక్క । సిద్ధవిద్యయొతవిలియీచేత లెల్ల॥ కలిత॥ ❋

(౬౩.) సీ॥ కల్పవృక్షంబెంచి కలివిచెట్టెంచుట తగవెరుంగనివారి తగవు
గాక । కావేరినదియెంచి కాలువలెంచుట పురుషుల యవివేకబుద్ధి
గాక । కౌస్తుభమణియెంచి గాజుపూసెంచుట జనుల యజ్ఞానంబు
సరళిగాక । మంధరాచలమెంచి మట్టితిప్పలెంచుట మతి చలించిన
వారి మతియుగాక । ఘనులనల్పుల నీరీతికలయగూర్చి । పలుకుచుం
డెడువారల భ్రాంతికాక॥ కలిత॥

(౬౪.) సీ॥ సాంపరదాయుఁడై శాస్త్రప్రవీణుఁడై యాగమజ్ఞుండైన యతఁడె
గురుఁడు । కడుతపోనిష్ఠుఁడై ఘనమంత్రసిద్ధుఁడై యధ్యాత్మవేత్త
యా నతఁడెగురుఁడు।పరమదయాళుఁడై పాపనిర్ముక్తుఁడై యాచారవం
తుఁడౌ నతఁడుగురుఁడు। ధూరిసుజ్ఞానియై బోధింపశక్తుఁడై యతిశాం
తచిత్తుఁడౌనతఁడె గురుఁడు । తలఁచియిటువంటి గురుఁజేరి వెలయవల
యు । సుజనులగువారు యీడేరఁజూచిరేని॥ కలిత॥ *

(౬౫.) సీ॥ శౌర్యంబుగల్గుట జన్మసాఫల్యంబు శాంతయూత్మవివేక సాధనం
బు । మానంబుదనకును మహనీయసంపద సిగ్గుతోఁబ్రతుకు సజ్జీవ
నంబు । సవినయవచనంబు సర్వవశ్యకరంబు వెలయు నాచారంబు
వెన్నుబలము । దానంబుసేయుట తనకదిదాచుట సజ్జనసంగతి సౌ
ఖ్యమొసఁగు । గానబుధులీగుణంబులు మానకెపుడు । తగిలిమిమ్ముఁభ
జింతురు దలఁచిదలఁచి॥ కలిత॥ *

(౬౬.) సీ॥ తినతినజిహ్వాడు తీపైనమొగచాటో సారెకుబల్కుట చప్ప దన
ము । కాంతలుమెక్కైన కడువేసటయు దోఁచు మెంతసంపఁగల్గు
నంతెచింత । కడువెడఁజొచ్చిన కణఁగులాఘవమెల్ల బాసలుతప్పిన
పాడిజెడును । ఇంటింటికేగిన నెడయుపెద్దరికంబు తనవాసివిడి
చినతరుగువన్నె । మట్టుమీరకలోకసమ్మతముగాను । గుట్టుతో
డుతఁబ్రతికిన కోటిసేయు॥ కలిత॥ *

(౬౭.) సీ॥ పరకాంతకైసింహబలుఁడుమృతుండయ్యె రాజ్యలోభమునకౌ
రవుఁడుమడిసె । పౌరుషోక్తులశిశుపాలుఁడుహతుఁడయ్యె మహిఁజూ
దమున ధర్మజుఁడు నోగిలె। యలపాండురాజు వేటాడిశాపమునొం
దెమునురావణుఁడు చలముననుమడసె । క్రూరదండంబున కూలెను
వేనుండు జడిసెపానమున రాక్షసగురుండు । ఘనవివేకులు వీరల
గతులుదెలిసి । వ్యసనములుమాని నడువంగవలయునిలను॥ కలిత॥ *

(౬౮.) సీ॥ ఇలఁదొమ్మరిడిజాతి హీనతలెంచదు పూటకూళ్లదిపుణ్యమునకు
బోరదు। జారకామినితన బావుచింతించదు మొనసిలజ్జయుమొంగ
మాటపడదు। విరహిణిమదిలోన వెలిపుపాటించదు చెలగిదూతిక
కడు సిగ్గుపడదు। పరగృహవాసిని పరనిందకోడదు బడిసంత బనిది
మొవ్వరిదిగందు। ధర్మవిదులిట్టి వారలదగులకెపుడు। వెలయసన్మా
గవతులై మెలగవలయు॥ కలిత॥ *

(౬౯.) సీ॥ తోడనల్గినకవి కానిపద్యముజెప్పుకడు ముచ్చుదొడరినకన్నబెట్టు।
ధనికుతోబోరిన తనువెట్టిగాగొను పశుకొమ్మునొంసిన పదరిపొడు
చు। భట్టుతోగినిసిన పలుకెలుంగులదిట్టు మాఘునిజెనకిన మురి
యగొట్టు। చేరియమాత్యునించిన భంగమశరిందు మంత్రజ్ఞుదొడ
రిన మంత్రమొదపృట్లుగావున యసమానమైనవైర।మెట్టివానికితగ
వుగాడెంచిచూడ॥ కలిత॥ *

(౭౦.) సీ॥ ప్రాయంబుగలనాడె పంతంబులీడేరు బలిమిగల్గిననాడె బరగు
జయము। సంపదగలనాడె సరవిసౌఖ్యముగలు తగవుగల్గుననాడె
ధర్మమొసగు। పిలువుగల్గిననాడె ప్రియమెల్లసిద్ధించు శోడిమిగల
నాడె శొసగుమాట। మన్ననగలనాడె మనవిచేకూడును చనువుగ
ల్గిననాడె సరసమమరు। మోసపోయినమటిరాదు మొదటిచంద।
మెటిగి నడిచినవాడెపో యెకటిడంద్రుడు॥ కలిత॥ *

(౭౧.) సీ॥ ధరణిదారిద్ర్యంబు దైన్యంబునొందించు బహుభీతికార్పణ్యము
డరజేయు। శంకయూరకమైన సరితోడువెదకించు బహులంపటత్వ
ముల్ భంగపరచు। తనసిగ్గుతనుదానె తలవంచుకొనజేయు చేసి
ననేరముల్ చింతగులుపు। వడినీచకృత్యంబు యవమాన మొనరిం
చు చెందివృద్ధత్వంబు శిథిలపరచు। తనువికారంబు లెప్పుడు తగులు
గాక। తొలగనియ్యకదుర్గతి దోచునెపుడు॥ కలిత॥

(౨౨.) సీ॥ సంసారికనుసరించకదీర దళితులనంగనాస హితునకడగరాదు।
పుత్రవంతునకును పోదుయాచింపక భువిగ్రహస్థునకాడిబొంకరా
దు। బంధుపోషకునకు భారమానకపోదు దేహధారికికాంతుదీర్చ
రాదు। శూద్రునకేమైన కూడుబెట్టకపోదు క్షేత్రవంతునకప్పు శా
యరాదు। నరునికిక వైరాగ్యంబు నడచుటెట్లు। రమణతోమిము
గొల్చువారలకుగాక॥ కలిత॥

(౨౩.) సీ॥ సుముఖుడౌటకునవ్వు చూపులెమెక్కుయుంబొంద మెచ్చుటకీవిగు
రుతుకూడి। యుండుటకోర్చుకొనుటయే సూచనముమన్నించుటకును
మంచిమాటయెరుక। వెసనమ్ముటకుచాడి వినకయుండుటె చన్వు
చేపట్టుటకుపొరశీనదెసన్న। దయదలంచుటకును తప్పుగానుటెసాక్షి
యిలినేలుటకునీటు లక్షణంబు। స్వామి యగువాడు భటునకు చనువు
లొసగి। మనుపదచినయట్టి సన్మానికులకు॥ కలిత॥ *

(౨౪.) సీ॥ చెలుపరానిమనుష్యు చెల్లదుకోపింప వైరిచేజిక్కినవదలజనదు।
విశ్వాసియగువాని విడుచుటయవినీతి ద్రవ్యాపహారుని తగదుమను
ప। పాపాత్ముడగునట్టి బంటునేలగరాదు ధర్మాత్ములయింపత
గవుగాదు। బుద్ధిజెప్పనివాని బోలదుభజియింప నపరాధిహితు
పై నలుగరాదు। వరుసనారసియధిపులువారివారి। గుణములెఱు
గుచు కార్యంబు గొనగవలయు॥ కలిత॥ *

(౨౫.) సీ॥ కోపంబు నణచిన గురుతరాధ్వరఫలం బింద్రియజయము మా
హేంద్రపదవి। చలముమానించుట సామ్రాజ్యవిభవంబు చంచలం
బుడుగుట సకలసిద్ధి। వెసనహంకారంబు విడుచుటభాగ్యంబు దైన్య
వర్తనమేయ ధర్మగుణము। నిందమానినయుక్కి నిరుపమలాభంబు
ఋణవిముక్తుండౌట హృదయసౌఖ్య। మింతకంటెను మేలులేదెంచి
చూడ। మహినినియతజ్ఞులగునట్టి మానవులకు॥ కలిత॥ *

(౨౬.) సీ॥ కామాతురత్వంబు కడుసిగ్గుపడనీదు ఘాతంబుసోకిన బుద్ధిచెడు
ను। యాకటనలశిన నతనికెక్కడిలావు రోగంబుబలశిన రుచులు దొ
లగు । కంగిశోకపువేళ గలుగదుహావణంబు యాచకునకుగల్గదెందు
సౌఖ్య। మాదుబిడ్డలుగన్న యప్పుడెపంతమువీడు వుత్సాహమెడలి
న నుడుగుబల్మి। యెందులకునౌను సంసారి యేమిజేయు । కలుగు
నవియునుతొల్లింటి ఫలముగాక॥ కలిత॥ *

(౨౭.) సీ॥ గరిమనేలికలేని కయ్యాకేడకునెక్క రాజాజ్ఞలేని రాజ్యంబుచె
డును। బహుధనంబులులేని బలమురాదేపనికొచ్చు బలములేని ధనం
బుదాతిగాదు । ధర్మంబులేనియా స్థానమంతయు వృధా సామునే
రనిపోటు సరవిగాదు । సవరణలేని విశాలదుర్గంబేల గట్టి తాణను
లేని గడినశించు । లంకెనొకటికి నొకటి యీలాగుదెలిశి। వరుసద
ప్పకధరయేలువాడెరాజు॥ కలిత॥ *

(౨౮.) సీ॥ సమమైనశత్రుతో సంధిసేయుటకార్య మెక్కుడైననుకప్పమిడ
గవలయు । యరినల్ప దళమైన దండెత్తగాదగు తొలగి డాగినను
పోదోలవలయు । యుద్ధరైనను భేద మెసగజేయుటయొప్పు కాక
గగ్గోలుగా గదమవలయు । చనకున్నశత్రుపై శత్రురేదుట లెస్స
యొండెముట్టడిజేసి యడుపవలయు । రమణనీరీతిదలపోయ రాజ
నీతి । యిట్లునడచిన విభుకులయెల్ల నేలు॥ కలిత॥ *

(౨౯.) సీ॥ దయతోడదీనుని దైన్యంబు బాపుట చెడినమానవుని రక్షించు
కొనుట । పేదకువర్త్తంబు పిల్చిదానిచ్చుట కడచనుయాతురుని గాచి
కొనుట । శరణుజొచ్చినవాని చనువిచ్చిమనుచుట యెదుటబడ్డయ
నాధ నేలికొనుట । చంపదెచ్చినవాని చావుమాన్పించుట యగతి
కుండగురోగి నరసికొనుట । యింతకంటెను పుణ్యంబు లెందుగల
వు । ధరణిపతులకునరయ భూతలమునందు॥ కలిత॥ *

(౮౦.) సీ॥ పతికిమాఱాడక పలుమాఱు నేడ్వక యలుగక మిగుల గయ్యాళి
గాక । తనుదిట్టుకొనక కాంతాళించి కొంగక ముచ్చిలించక పా
పమునకు జొరక । పొరుగింటికేగక పరనాత్మ దలచక కుపిత గాక
పరానుకూలి గాక । అదవ దాచక మర్మ మావల జెప్పక బొంకక క
దునిద్ర బోతుగాక । కాపురము జేయు కోమలి గల్గెనేని । పల్కనే
టికి పురుషుని భాగ్యమహిమ॥ కలిత॥ *

(౮౧.) సీ॥ ప్రాణంబుతోలంకె పాటిచితన సతి ధనరుణంబునలంకె తనయు
డరయ । సుఖదుఃఖములలంకె పొందితల్లియు దండ్రి పాలికిలంకె
లుభ్రాతలెందు । భువిమానరక్షణంబునకు లంకె మఱంది మేలతని
య్యనులంకె మేనమామ । మేలుమీదటలంకె మిత్రవర్గంబెల్ల హ
ర్షంబునకు లంకె యల్లుడరయ । వారివారికి తగినట్టి వరుస దెలిసి ।
నడువవలయును యజమానుడైనవాడు॥ కలిత॥ *

(౮౨.) సీ॥ ఇహముసాధించుట యిలకీర్తి వడయుట సర్వంబు దెలియుట
చదువుకొనుట । యనుభవించుట భోగ మఖిలపూజ్యుండౌట నిధులు
పెట్టుట కార్య నిపుణుడగుట । యర్థమార్జించుట యధికులతో సఖు
డౌట నుతికెక్కి బ్రతుకుట చతురుడగుట । పుత్రుల గాంచుట పు
ణ్యంబు జేయుట మురహరు గొల్చుట ముక్తిగనుట । యిట్లు మెలగని
నరజన్మమేమి భాతి । సజ్జనులు నేర్తురిటువంటి సరణి దెలియ॥ కలిత॥

(౮౩.) సీ॥ ఏనుగలావెంత యిలమావటీడెంత తిమిరంబు బలిమెంత దీపమెం
త । ఘనసముద్రంబెంత కలశధారకుడెంత బహుకాననంబెంత పర
శువెంత । పారెడు నీరెంత పర్వతంబది యెంత హరుడెంత నృపుల
కుప్పాస్త్రమెంత । భీకరఫణియెంత వాకట్టు వేరెంత బహురాజ్య
మెంత భూపాలుడెంత । యెవ్వరికి దొడ్డు కొంచంబు లెంచ వలదు ।
నడచునిటువంటి నీనామకములు భువిని॥ కలిత॥ *

(౮౪.) సీ॥ పెంచంగ పెరిగినా పృథ్విపైకొండలు విత్తిరాయడవుల వి త్తన ములు। కాల్వలుగట్టిరా ఘనసముద్రములకు యేతంబులెత్తిరా మే రులకును। మేతలుబెట్టిరా మృగములకెందైన మఱియీత నేర్పిరా మత్స్యములకు। పెండ్లిండ్లుజేసిరా పెనగపక్షులకును పూశిరా వా సనల్పువ్వులకు। యెవ్వరెవ్వరి పోషించి రెంచిచూడ। వరుసనీ దైవరక్షకత్వమునగాక॥ కలిత॥ *

(౮౫.) సీ॥ శక్తికిమగనిదుర్గమము లేయగరాదు చదువకతర్కింప జన దుసభల। యేనుగతోవ్వ్రే డేలాటమాడంగ మేనయని బాంధవం బెందువలదు। వఫులేనట్టి యాత్రయము లేయగరాదు నాగినుప ద్రవభూమి నుండరాదు। గడుసరిలోభిని యడుగుటకష్టంబు దైవం బుమీదిక్రోధంబుజెల్ల। డెంతమాత్రంబుదనశక్తి యంతమాత్ర। మ రశియొనరించు నాతండెపురుషుడెందు॥ కలిత॥ *

(౮౬.) సీ॥ గాడిదెమోయుగునా గంధంబువాసన లేదూరపందికిమొదలకో త। వాడకోడికినాదివారంబువలువదు కోతికిమరితాళ్మిగుణములే దు। చిరతలకేటికి శీలవంతులయున్కి యెద్దటుకులచవి యేమియె ఱుగు। వరుసతోకుక్కదేవరబోన మెరుగదు మొసలికి పడిశంబు మొదలలేదు। సహజమూర్ఖులు యిటువంటిజాడవారు। వారిగుణ ములు దిద్దంగపశముకాదు॥ కలిత॥ *

(౮౭.) సీ॥ పొలియించుదయ్యంబు పుణ్యంబులెంచునె భయపడవారల బట్టు గాక। పాముసెజితముమెంబడి దంచనపుగుండ్లు తనుసూటి దప్పక దాకుగాక। చిచ్చెంత పెరిగిన శింగారమెరుగునె తనుగాలి పైపున తగులుగాక। తొలకరివానలు దొరతనంబెంచునె తగిలి వాకిటను న్నతడుపుగాక। నీవునేర్పిన మహిమలెనిదియు। నెల్లనెట్లుగావ లెనెవ్వరి కట్లనుండు॥ కలిత॥ *

(౮౮.) సీ॥ భూమి తమ దేహంబు పాలించిచూచిన రాజు ప్రాణంబు శ్వాసాంతర
బు శిరసు । కడియించినధనంబు ఘనత నాయుష్యంబు మతిసత్ప్ర
ధానిధర్మంబుతోడు । కరిచరణాదులు కరితురంగంబులు ఘనవిచా
రమునీతి కరుణదెలియ । బలువైనదుర్గముల్ పంచేంద్రియంబులు స
రవిచైతన్యంబు సర్వబలము । కాలపురుషుండవైనీవు ఘనత మెరశి।
శేయుచుండువురాజ్యంబు చెలగిచెలగి॥ కలిత॥ ॥

(౮౯.) సీ॥ ధరలోనయావులు తమదూడలకునెల్ల పెట్టెనామేతలు ప్రియము
తోడ । బొక్కలుత్రవ్వించి బోయెనానక్కలుతమపిల్లలకునిరంత
రమునుండ । తలగప్పికినీరు తాగకూనలకును కట్టెనాచెరువులు క
ప్పలెల్ల । ప్రియముతోరతిసల్పి బిడ్డలుగనుమని చెప్పెనాసింహముల్
శిశువులకును । వట్టిభ్రమతల తమపుత్రవర్గములకు । తల్లిదండ్రు
లువలతురు ధనముగూర్ప॥ కలిత॥ ॥

(౯౦.) సీ॥ ముదిమితీగెలుబారి ముంచినవైవశి కడుమేన నరములు గాను
పిందు । తనమేనుగనుగొని తానునవ్వెడుక్రియ మీసముల్ గడ్డంబు
మిగులనెరయు । పంచేంద్రియములకు పరగనోడితినని వెన్నుచూపి
నమాడ్కివీపువంగు । యుప్పతిల్లినధన ముప్పతిశిరీతినేర్పడుబుఘ
వులై యెమ్మెలెల్ల । యిట్టిజరచాత చిక్కినయట్టినరుడు । మనసుద
నియగభోగింప మనసుబెట్టు॥ కలిత॥ ॥

(౯౧.) సీ॥ అర్థంబు దేహంబు యాచార్యుసొమ్మని యాయాజ్ఞదప్పకయాస్త
గలిగి । తగినశిశ్రూషకు తనువలవడజేసి మతిగల్గి యేప్రొద్దు మంపు
విడచి । యుపదేశమిచ్చిన యూహలుదలపోసి యాహరంద్రల కాస
పడక । వేసరకాత్మలో విశ్వాసమెడలక హరిభక్తి గురుభక్తినధి
కమగుచు । నున్నయాతడుశిష్యుండు నుర్విమీద । పరగశుభమూర్తి
యతిలోకపావనుండు॥ కలిత॥ ॥

(౯౨.) సీ॥ దైవంబుగురుమును ధరఁగలండనినమ్మి తలపోసిమనుటయుత్తమ
గుణంబు । కలదువేదముసూక్తి కలదుపుణ్యంబని మరిభక్తిసేయుమ
మంచితనము । యజ్ఞాదికర్మంబు లెల్లప్రపంచంబు సత్యంబు లను
టనిశ్చలమతంబు । హరినారాయణచేజీకిక్క నాతడెసర్వజ్ఞు డనిభజించు
టయది యాదిమతము । చదివితెలిసినపెద్దల సమ్ముఖమున । నెరు
గుసత్యకి సఫలమౌ నీమతంబు॥ కలిత॥ *

(౯౩.) సీ॥ ఉచితకార్యము రాజు యొకపరివినకున్న మరియు జెప్పఁగదగు
మాన్యులకును । తగవెంచకలిక తన్నుకోపించిన యెగ్గుబెట్టఁగరా
దు హితునకెవ్వుడు । తన వినుం డొకపరి తప్పుగాఁజేసిన యమర
శాయఁగవలె నాప్తునకును । మరచినయధిపతి మనసులో పనులెల్ల
నెచ్చరించగవలె నిష్టులకును । సచివునకుబోదు పతికినీచందమునను।
హితముగోరుచు నీరీతి నైనయవలయు॥ కలిత॥ *

(౯౪.) సీ॥ ఆకలియటుమాని యట్లుండనిచ్చునె పిండివైనను దినుపించు
గాక । శీతోష్ణములుకడు శిగ్గుకోసిల్పునె ప్రేమకంబళము గప్పించు
గాక । సరసకామము బ్రహ్మచర్యంబునిల్పునె పొంచియొక్కతె తగి
లించుగాక । కోరియాసలుమంచి గుణములునేర్పునే పరిచర్యలకు
నొడంబరచుగాక । యెంతవారికిపంతంబు లెట్లుగల్గు । మీకుశర
ణనిబ్రతుకుటే మిగులనేర్పు॥ కలిత॥ *

(౯౫.) సీ॥ కుశలుడైప్రతిమచే కొనితీర్చఁగుగాక తనరూపు చక్కదిద్దంగ
రాదు । మగుశలవలపించు మందుగల్గెడుగాని మరిదుర్గుణము మా
న్పమంచూలేదు । కొత్తగానొకజన్మ మెత్తంగవచ్చుగాని మరి పూర్వ
దేహంబు మగిడిరాదు । కొల్పులుకృషిజేసి కూర్చంగబడుగాని భు
జియించినదిగాడె బోయరాదు । దైవకృత్యంబులివి యాలదప్పని
చ్చు । పురకెలోకులుభ్రాంతిచే యుదురుగాక॥ కలిత॥ *

(౯౬.) సీ॥ సరకులు గొనవచ్చు సాధించితేవచ్చు కోరి సుజ్ఞానంబు కొనగ రాదు। తపముసేయగవచ్చు ధనముగూర్పగవచ్చు భువినగ్రజన్ముడై బుట్టరాదు। కాశికిబోవచ్చు క్రమ్మరరావచ్చు తెలిసి సుషుమ్న భేదింపరాదు। మౌనిగావచ్చు నేమములుజూపగ వచ్చు పారెడుమనసు నిల్పంగ రాదు। నేర్పునేగతినెవ్వరు నేర్చిరైన। సరవితో బ్రహ్మవేత్తల సరికి రారు॥ కలిత॥

(౯౭.) సీ॥ ప్రియముతో భుజియింప పిలవనివారింట కడుపవమి యదియొక్క కోటిసేయు। తనునుదాసీనుగా దలచువారింటికి కోరి పోకుండుటె కోటిసేయు। తగనిచుట్టంబింట తగిలికన్యక నిచ్చు కొనక యుండుటయొక్క కోటిసేయు। తనకపకారముల్ తగిలిజేసినవారి కోరకుండుటయొక్క కోటిసేయు। యొనరయిటువంటి వె[illegible]ర్వివీమిద। నేర్చినడచిన వారలె నీతిపరులు॥ కలిత॥ *

(౯౮.) సీ॥ అతివేగకపటాత్ము డాదరించుటకన్న నెనరైనవాడు తిట్టినను మేలు। రోయనిట్టుడుబెట్టు పాయసాన్నముకన్న భక్తి చేబోయు నంబలియు మేలు। యలయించితాపను లైదులిచ్చుటకన్న యవ్వడొకరువ్వయిచ్చి ననుమేలు। పలుమారుద్రిప్పితా పలుచనాడుటకన్న యప్పుడొకమాటలే దనుటమేలు। పలవపెద్దామబంగారు ప్రతిమకన్న। యతిగుణావతి నల్లని దైనమేలు॥ కలిత॥ *

(౯౯.) సీ॥ కాంచనపావలు గజ్జులునందియల్ కడుమించుమొలచంద్ర కావిపట్టి। పీతాంబరంబును బిళ్లలమొలనూలు బిగియించికట్టిన [illegible]డు కటారి। వరదానకంము నుజ్జ్వలద డహస్తంబు పటుశంఖచక్రోరు బాహుయుగము। యొరపైననాభియు నుదరబంధంబును యలమేలుమంగతో హారములును। శిరసుమకుటంబు తిరుమణి చిత్రమకర। కుండలంబులు గలమిమ్ము కొలుకొల్తు॥ కలిత॥ *

(౧౦౦.) సీ॥ మాధవగోవింద మధుసూదనాచ్యుత వామనప్రద్యుమ్న వాసు
దేవ। కృష్ణదామోదరకేశవ శ్రీధరహరివిష్ణు పురుషోత్తమానిరు
ద్ధ। సంకర్షణాధోక్షజత్రివిక్రమపద్మ నాభ జనార్దన నారసిం
హ। శౌరిహృషీకేశ నారాయణోపేంద్రకా లాంతకముఖ నామకా
ళ్లపాక। యన్నమాచార్యసుతచిన్న నామ్యాయుండ। ప్రణుతిజే
సితిగైకొమ్మ పద్యశతము। కలితలక్ష్మీశ సర్వజగన్నివేశ విమలరవి
కోటి సంకాశ వేంకటేశ॥ *

సీ॥ శ్రీవెంకటేశనీ చరణ సేవకుడయిన యలతాళ్ల పాక చిన్నన్న
గారు। యింపులుగులుకు నీసీసశతకంబురచియించె విబుధు లౌ
రాయనంగ। సలకా న్వయాంబుధీ సదమల చంద్రుడు శ్రీనివాసా
ఖ్యుండు చెన్నుమీర। శ్రీకాకుళార్యుల స్వీయ ముద్రాయంత్ర భవ
నంబునందు సుబద్ధముగను। రత్నములనేర్పరించెడి రసికతధువి। దె
లియ ముద్రించెదివ్యులు దెసల బొగడ। కలితలక్ష్మీశ సర్వజగన్ని
వేశ విమల రవికోటిసంకాశ వేంకటేశ॥ *

వేంకటేశ్వరశతకము,

సంపూర్ణము.

---

౧౮ పేజీ- ౪౪ గో పద్యములో మొదటిబంతి (చెలగిపుణ్యుని జేరి చిరకాల మనుబ్రతుకు)—అనుటకుబదులుగా.— (చెలగిరొక్కని జెరచినవాని బ్రతుకను) అనివుండవలయును.

శ్రీ

ప్రకటన.

ఇందువలన సకలమైనవారికి తెలియచాయుడ

మేమనగా

స్వయంప్రభాచరిత్రము శ్రీరాములవారి ఆజ్ఞానుసారము ఆంజనేయులవారు, సీతాదేవిని వెతుకుటకు పోవుకాలముతో సముద్రమునద్ద పర్వతగుహలో చూచిన (స్వయంప్రభ) అనెగుహలోవుండిన స్వయంప్రభ యుద్ధానంతరము శ్రీరామచంద్ర దర్శనము చేసి స్తోత్రముచేయుట పోవుచున్నది కైలాసమునందు పార్వతీ సమేత సాంబశివునివలన వరమునుపొందు కనకపురి వణిజానాదులుగలది యిదియొక్కప్రావశారము (రాధగా) జన్మించుటకు హేతువులనుజాప శృంగారయోగభక్తిరస యుక్తంబగునది అచ్చు యయుచున్నారము.

పూర్వకవులచరిత్రము తొలిభాగము రంగనాథ మంత్రిభాస్కర మూలభాస్కర నన్నయభట్టు తిక్కన సోమయాజి యజ్ఞప్రగడల చరిత్రములుగలది. ౦-౪-౦-

౨. వభాగమునందు శ్రీకృష్ణదేవరాయలు అల్లసానిపెద్దన్న ముక్కుతిమ్మన్న భట్టుమూర్తి కంసాలభద్రయ్య వీరికథలు గలవి. (౦-౪-౦-

౩. వభాగమునందు పిల్లలమఱ్ఱి పినవీరభద్రయ్య తెనాలిరామకృష్ణుడు వీరిచరిత్రలు. ౦-౪-౦-

అనువత్యాగిజామను నామపదము. ౦-౧-౦-

జీవన్ముక్తిఅనే పరమపదక్రీడాపటము

పాచికలు ౩- సహా. ౦-౬-౦-

యిదియుగాక సంస్కృతాంధ్రి గ్రంథములు వలయువారలు చెన్నపట్టణము పెద్దినాయునిపేట సీనుమొదలివీధి (౭) వ- నెంబరుగలస్వగృహమునందుండుమాకు వ్రాశితెప్పించుకొనవలయును.

వాల్యూ పేబిల్‌గా పంపబడదు,

వం. శ్రీకాకుళం చార్యులు అక్కదుబ్రదర్సు.